## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | బుధవారం 4 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# పదవికో రేటు!



- కౌన్సిలర్‌కు రూ.అర కోటి, ఛైర్ పర్సన్‌కు రూ.5 కోట్లు!
- ఛైర్‌పర్సన్‌కో రేటు – కౌన్సిలర్‌కు మరో రేటు
- ధన బలమున్నోళ్లకే బీ–ఫారం
- ఖర్చు పెట్టే స్తోమత ఉన్న వారికే బీ–ఫారం
- ఛైర్‌పర్సన్‌కో రేటు, కౌన్సిలర్‌కు మరో రేటు
- పుర ఎన్నికల్లో జోరుగా ధన సమీకరణాలు
- ఆయా జిల్లాలోని పరిస్థితులు ఇలా!

**హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ విన్నా మున్సిపల్ ఎన్నికల పేరే వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో రాజకీయ ధన సమీకరణాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 7 నగరపాలక, 116 పురపాలిక సంఘాలకు ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. రాజకీయ అనుభవం, వరుసగా గెలుపొం దిన చరిత్ర, సామాజిక వర్గాల మద్దతు ఇవేవీ అభ్యర్థుల ఎంపికకు కొల మానం కావడం లేదు. ఆయా పార్టీల ముఖ్య నాయకులు, అధ్యక్షుడు కాసులున్న వారి వైపే మొగ్గు చూపుతున్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులు బరిలో ఉండేందుకు అవకాశం ఇవ్వాలని ఆయా రాజకీయ నాయకుల వద్దకెళ్లి ఆరా తీస్తే, అక్కడ తెలిసిన విషయమేమిటంటే 'ఇవి చాలా ఖరీదుతో కూడుకున్న ఎన్నికలు. కార్యకర్తలు మొదలు ఓటర్ల వరకు ప్రతీది డబ్బుతో ముడిపడిన వ్యవహారం. మీ డివిజన్‌లో ప్రత్యర్థి పార్టీలు ఓటుకు గరిష్ఠంగా రూ.10 వేలు చెల్లించేందుకైనా సిద్ధంగా ఉన్నారు. మీరు కూడా ఇందులో ఉండాలంటే రూ.అర కోటి, ఛైర్‌పర్సన్/మేయర్ కావాలంటే రూ.5 కోట్లు సొంతంగా - మిగతా3లో



## ఈ ట్రేడ్‌డీల్‌తో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టం

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలు
- ఆక్వా,టెక్స్‌టైల్స్ ఎగుమతిలో మనకు ఇబ్బందులున్నాయి
- వాణిజ్యం ఒప్పందం విషయాన్ని పార్లమెంట్‌లో చెప్పాలని చూశాం
- ఈలోపే ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విషం చిమ్మారు.
- వాణిజ్య ఒప్పందంతో ఏ వర్గానికి నష్టం జరగదు.
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఎన్డీయే ఎంపీలకు ప్రధాని ట్రేడ్ డీల్ అంశం.



## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

- వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ
- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ
- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న
- అంతా అయ్యాక ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారన్న రాహుల్



## నిబంధనలు పాటించాల్సిందే

- వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు
- భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలి
- భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదు
- దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా
- కొన్నిసార్లయితే తమలాంటి వ్యక్తులే ఆ పాలసీలను అర్థం చేసుకోలేక సతమతం అవుతుంటారు

## సుస్థిర ప్రగతికి దోహద పడేలా బడ్జెట్



- పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ఉచితాల కోసమే బడ్జెట్ అన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపాటు
- 3 హైస్పీడ్ రైల్ కారిడార్లు రాబోతున్నాయని వెల్లడి
- ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్–2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది

**హైదరాబాద్**

ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహద పడేలా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్–2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బడ్జెట్ సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా - మిగతా3లో



## ఎస్‌ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...

- భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు
- ఎస్ఎఫ్‌డీఆర్ టెక్నాలజీని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీవో
- ఒడిశాలోని చాందీపూర్ తీరంలో జరిగిన ప్రయోగం
- సుదూర గగనతల క్షిపణుల అభివృద్ధికి మార్గం సుగమం
- ఈ టెక్నాలజీతో భారత్‌కు పెరగనున్న వ్యూహాత్మక బలం

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



- మున్సిపల్ ఎన్నికలు, రాజకీయ పరిణామాలపై చర్చ
- జూబ్లీహిల్స్ క్యాంపు కార్యాలయంలో మంత్రులతో సీఎం భేటీ
- పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో రాజకీయ పరిణామాలపై చర్చ
- మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల రాజకీయ పరిణామాలపై చర్చ

## కోదండరాం, అజారుద్దీన్ నియామకాలకు మార్గం సుగమం

- కేబినెట్ నిర్ణయం ఉంటే చాలు
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంకోర్టు క్లారిటీ
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు
- ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు
- కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చున్న సుప్రీంకోర్టు



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల అంశం గత కొంతకాలంగా రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు - మిగతా3లో



## లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత... 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్
- ఛైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం
- చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం

# రాజకీయాలను వ్యాపారంగా మార్చిన పాలక పార్టీలు

**రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చిన బూర్జువా పార్టీలు**

**ప్రజా సమస్యల పరిష్కారం, రాజకీయ విలువలకై ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) పోటీ**


**ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట రన్ న్యూస్** ప్రజాసేవ కోసం ఏర్పడిన రాజకీయాలను వ్యాపారంగా మార్చి లబ్ధి పొందడమే ధ్యేయంగా రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రలోభాలతో పాలక పార్టీలు ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీస్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేయాల్సిన పాలక పార్టీలు స్వార్థంతో అధికారం కోసం ఎన్నికల్లో గెలవడానికి విలువలను మరిచి తప్పుడు పద్ధతుల్లో ఓటర్లను ప్రభావితం చేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్న సమస్యలపై చిత్తశుద్ధిలేని పాలకులు సమస్యలను మరింత పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతికి నిజాయితీకి రాజకీయ విలువలకు నిలువుటద్దంగా నిలిచిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ లాంటి త్యాగధనుల ఆశలు ఆశయాలకు భిన్నంగా పాలక పార్టీలు వ్యవహరించడం దారుణం అన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణ కవచమా పాలకుల ప్రతీకార ఆయుధమా





**తెలంగాణ రన్ న్యూస్** నేడు భారత ప్రజాస్వామ్యంలో సామాన్యుడిని వేధిస్తున్న అతిపెద్ద ప్రశ్న: "న్యాయం నిష్పక్షపాతంగా ఉందా? లేక రాజకీయ అధికార మార్పిడికి అనుగుణంగా రంగులు మార్చుకుంటుందా?"ప్రస్తుత పరిణామాలు గమనిస్తే, చట్టం తన పని తాను చేసుకుపోవడం కంటే.. అధికారం ఉన్నప్పుడు ఒకలా, కోల్పోయాక మరోలా వ్యవహరిస్తోందన్న భావన ప్రజల్లో బలపడుతోంది. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల కంటే రాజకీయ ప్రయోజనాలే శక్తివంతమైనవనే ఈ సందేహం, ప్రజాస్వామ్య మూలాలకే సవాలుగా మారుతోంది.. నిన్నటి పాలకులు.. నేడు నిందితులు! నిన్నటి వరకు అధికార పీఠంపై ఉండి వ్యవస్థలను శాసించిన వారు, అధికారం మారగానే దర్యాప్తు సంస్థల ముందు నిందితులుగా నిలబడటం ఇప్పుడు నిత్యకృత్యమైపోయింది. ఇది నిజంగానే అవినీతిపై జరుగుతున్న పోరాటం అయితే ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే. కానీ, ఈ చర్యలు కేవలం 'రాజకీయ ప్రతీకారం' కోసమే జరుగుతున్నాయన్న సందేహం సామాన్యుల్లో కలుగుతోంది. దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా, పాలకుల చేతిలో రాజకీయ సాధనాలుగా మారితే అది వ్యవస్థల మనుగడకే ప్రమాదకరం. రాజకీయ చదరంగంలో 'పావులు'గా దర్యాప్తు సంస్థలు కేంద్రంలోనైనా, రాష్ట్రంలోనైనా అధికారం మారగానే పాత ఫైళ్లకు ఉన్నట్టుండి దుమ్ము దులపడం ఒక ఆనవాయితీగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు: ఏ అక్రమాలు కనిపించవు. ప్రతి వ్యవహారం 'క్లీన్' గా ఉన్నట్లు భ్రమ కలిగిస్తారు. అధికారం కోల్పోగానే: అవే వ్యవహారాలు అకస్మాత్తుగా 'కేసులు'గా మారుతాయి. విచారణల పరంపర మొదలవుతుంది. ఇది యాదృచ్ఛికం కాదు; దర్యాప్తు సంస్థల స్వయంప్రతిపత్తిపై పాలకుల అపరిమిత పట్టుకు నిదర్శనం. అధికారుల బదిలీలు, పోస్టింగ్స్ అన్నీ రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే సాగుతుండటంతో, ఈ సంస్థలు తమ స్వతంత్రతను కోల్పోయి 'ప్రతీకార వేదికలు'గా మారుతున్నాయన్న విమర్శలు వెలువడుతున్నాయి. రాజకీయ 'శుద్ధి': పార్టీ మారితే పాపాలు పటాపంచలేనా? ప్రస్తుత రాజకీయాల్లో 'అవకాశవాదం' పతాక స్థాయికి చేరుకుంది. నిన్నటి వరకు అవినీతి ఆరోపణలతో దర్యాప్తు సంస్థల చుట్టూ తిరిగిన నేత, నేడు అధికార పక్షంలో చేరగానే అకస్మాత్తుగా నిజాయతీ గల మనిషిగా' మారిపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తోంది. ద్వంద్వ న్యాయం : ఒకే నేరం చేసినా.. అధికార పక్షంలో ఉంటే 'రక్షణ', ప్రతిపక్షంలో ఉంటే 'శిక్ష' అన్నట్లుగా పరిస్థితులు మారుతున్నాయి. ఇది చట్టం ముందు అందరూ సమానులే అనే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. విశ్వసనీయత ప్రశ్నార్థకం : నేతలు పార్టీ మారగానే విచారణలు మందగించడం చూస్తుంటే, దర్యాప్తు సంస్థలు కేవలం 'రాజకీయ లొంగుబాటు' కోసం వాడుకోబడుతున్నాయా? అన్న అనుమానం కలగక మానదు. మీడియా ట్రయల్స్: విచారణకు ముందే శిక్షలు !నేడు టీవీ స్టూడియోలే న్యాయస్థానాలుగా మారుతున్నాయి. విచారణ పూర్తికాకముందే ఒక వ్యక్తిని నేరస్థుడిగా ముద్ర వేసే 'మీడియా ట్రయల్స్' ఆందోళన కలిగిస్తున్నాయి. దీనివల్ల వ్యక్తిత్వ హననం జరుగుతోంది. భవిష్యత్తులో కోర్టు నిర్దోషిగా తేల్చినా, అప్పటికే ఆ వ్యక్తి సామాజికంగా కోలుకోలేని నష్టాన్ని చవిచూస్తున్నారు. వ్యవస్థల విముక్తి: పునరుద్ధరణకు మార్గాలు వ్యవస్థల కాపాడి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని సంస్కరణలు తక్షణావసరం: దర్యాప్తు సంస్థల స్వయంప్రతిపత్తి : ఇవి కార్యనిర్వాహక వ్యవస్థ చేతిలో కీలుబొమ్మలుగా మారకుండా, కేవలం రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీగా ఉండేలా చట్టబద్ధమైన స్వయంప్రతిపత్తిని కల్పించాలి. ప్రత్యేక కోర్టులు – సత్వర విచారణ: రాజకీయ నేతల కేసుల కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, నిర్ణీత కాలపరిమితిలో విచారణ పూర్తి చేయాలి. న్యాయప్రక్రియ నేరస్థులకు రక్షణ కవచం కాకూడదు. నియామకాల్లో పారదర్శకత : కీలక సంస్థల అధిపతుల ఎంపికలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించకుండా.. అధికార, ప్రతిపక్షాలతో పాటు న్యాయవ్యవస్థకు భాగస్వామ్యం కల్పించాలి. అధికారం మారిన ప్రతిసారీ న్యాయం తన దారి మార్చుకుంటే, అది ప్రజాస్వామ్య పతనానికి నాంది అవుతుంది. న్యాయం ఎప్పుడూ పాలకుల వైపు కాదు, ధర్మం వైపు నిలబడాలి. వ్యవస్థలు వ్యక్తుల ఇష్టాయిష్టాలకు అతీతంగా పనిచేసినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. లి జి. అజయ్ కుమార్

## సుజాతనగర్ 22వ డివిజన్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి చింతలపూడి పార్వతి





**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 03 ఫిబ్రవరి** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సుజాతనగర్ 22వ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థిగా చింతలపూడి పార్వతి బరిలో నిలిచారు. ప్రజల సమస్యలే తన బాధ్యత, ప్రజల నమ్మకమే తన బలమని పేర్కొంటూ ఇంటింటా జననాడిగా ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ప్రతి వీధి, ప్రతి కాలనీ సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, చెత్త సమస్య, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారాలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ప్రతి ఇంటికి చేరాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. నిజమైన మార్పు ప్రజల ఓటుతోనే సాధ్యమని పేర్కొంటూ 22వ డివిజన్‌కు మంచి భవిష్యత్తు అందించేందుకు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బిఆర్ఎస్ నాయకులు చింతలపూడి జగన్ ఆధ్వర్యంలో ఈ ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది.

# రామగుండం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మారుతి, విఠల్ నగర్‌లో డివిజన్స్ మీటింగ్



గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి.

**రామగుండం కమిషనరేట్ ఫిబ్రవరి3(రన్ న్యూస్)**ఏరాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతినగర్ (60వ డివిజన్), విఠల్ నగర్ (12వ డివిజన)లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్‌ను పాటించాలి, గొడవలు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సందేశాలు చేయడం, వ్యక్తిగత దుషణలు, అక్రమ, అసత్య ప్రచారం చేయరాదని సూచించారు. ప్రభుత్వం కార్యాలయాలకు, దేవాలయాలకు, మసీద్ లకు ఎలాంటి వాల్ పోస్టర్స్ అంటించడం, వాల్ రైటింగ్ రాయడం చట్టరీత్యా నేరం, కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. మీ డివిజన్ పరిధిలో ప్రైవేట్ ఇంటి గోడలపై ప్రచారంకి సంబందించిన వాల్ పోస్టర్స్ అంటించడం, వాల్ రైటింగ్ రాయడం చేస్తే ఇంటి యజమాని అనుమతి తీసుకోవాలి. ప్రచారం ఉదయం 6:00 నుండి రాత్రి 10:00 గంటలకు ముగించాలి. మైక్ ఉపయోగిస్తే తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి. ప్రచారం చేసే సమయంలో ర్యాలీలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి. ర్యాలీ సమయం తెలిపినచో అందరూ అభ్యర్థులకు అవకాశం కల్పించేలా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనియా సంఘటనలకు తావులేకుండా భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలకు 100మీటర్ల దూరంలో ఉండాలి, కేంద్రం వద్ద కండువాలు ధరించి ప్రచారం చేయకూడదు. గుంపులు గుంపులుగా ఉండకూడదు. ఓటు వేయడానికి వెళ్లే సమయంలో మొబైల్ ఫోన్ పోలింగ్ కేంద్రం లోకి తీసుకెళ్ల కూడదు. ఓడిపోయిన, గెలిచిన అభ్యర్థులు, వారి అనుచరులు ఎవరిని కించపరిచే విధంగా, అసభ్యకరంగా మాట్లాడకూడదు. ప్రజలు గెలిపించి ఇచ్చిన అవకాశంను ప్రజా సమస్యల గురించి, అభివృద్ధి గురించి అందరితో కలిసి పనిచేయాలి అన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఎన్నికలు కోడ్ ఉంటుంది కనుక ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు టపాకాయలు కాల్చడం చేయకూడదు. ప్రతి ఒక అభ్యర్థి వారి వారి అనుచరులకు ముందస్తు ఆదేశాలు, హెచ్చరికలు చేస్తూ, వారిని గమనిస్తూ ఉండాలి అని ఎవరైనా అనుచరులు ఎన్నికల నియమాల ఉల్లంఘనలకు పాల్పడితే, అభ్యర్థులపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే పోలీస్ కు, ఎన్నికల అధికరులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఎన్నికలు శాంతియుతంగా నిర్భయంగా, నిబద్దతతో నిర్వహించేలా, ప్రజలు అభ్యర్థులు పోలీస్ సహకరించగలరు ఎన్నికల నిర్వహణకి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ డివిజన్ మీటింగ్‌లో ఎస్ఐ రమేష్, అనూష, స్థానిక కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, క్రైమ్ సిబ్బంది, బ్లూ క్లోట్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 38వ డివిజన్‌లో బిఆర్ఎస్ అభ్యర్థిగా బత్తుల మధుచందు ప్రజాసేవ సంకల్పం




**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 03 ఫిబ్రవరి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ మండల పరిధిలోని 38వ డివిజన్‌కు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బత్తుల మధుచందు పోటీ చేస్తున్నారు. టీచర్స్ కాలనీ, గట్టాయిగూడెం, ఒడ్డుగూడెం ప్రాంతాల నుంచి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆయన బరిలో నిలిచారు. పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగాకాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆశీస్సులు, సహకారంతో ఆయన ఎన్నికల బరిలో ఉన్నారు. బీటెక్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన మధుచందు ప్రజల మధ్యనే ఉంటూ శ్రామికుడిగా పనిచేస్తూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. టీచర్స్ కాలనీ, గట్టాయిగూడెం, ఒడ్డుగూడెం గ్రామాల ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యుత్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, మురికి కాలువల సమస్యలు సహా డివిజన్‌లోని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

**విద్యను కార్పొరేటీకరణ చేసేందుకు కుట్రలు**


**ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్**



**వరంగల్ రన్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కకు పెట్టిందని ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈరోజు వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి ఎం సి పి ఐ (యు) ఓంకార్ భవన్ ఆఫీస్ నందు ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యుడు వెనీష్ అధ్యక్షతన జరిగింది అనంతరం ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ ఆదివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2026 – 27 కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి నిరాశ మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు కేవలం 1,39,289 కోట్లు కేంద్ర బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు జిడిపిలో ఆరు శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి చాలా దూరంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు గ్రామీణ ప్రాంతాలు పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా కార్పొరేటీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు ఈ విధంగా విద్య పేద, మధ్యతరగతి వర్గాల వారికి విద్య అందరిని ద్రాక్షగా మిగులుతుందని అన్నారు ఒకవైపు పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత సౌకర్యాలు లేమీ ఉండగా వాటిని తీర్చే ఉద్దేశం బీజేపీ ప్రభుత్వానికి లేదని అన్నారు నూతన జాతీయ విద్యా విధానం – 2020 (చీఇూ) అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఈ బడ్జెట్ అంతా కూడా విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే కుట్రలు పన్నుతున్నారని వారు అన్నారు కాబట్టి తక్షణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు లేనియెడల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కమిటీ సభ్యులు పవన్ నాయకులు చిన్ను తదితరులు పాల్గొన్నారు

## 25వ డివిజన్‌లో కాంగ్రెస్ బీఫామ్ స్వీకరణ..

**గెలుపు నాదేనంటూ కనుగుంట్ల శ్రీనివాస్ ధీమా**



**రన్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 03 ఫిబ్రవరి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కనుగుంట్ల శ్రీనివాస్ అధికారికంగా పార్టీ బీఫామ్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తన విజయం ఖాయమని స్పష్టం చేశారు. తనకు పోటీగా నిలిచే పరిస్థితి లేదని, ప్రజలే తన బలమని ధీమా వ్యక్తం చేశారు. బీఫామ్ స్వీకరణ కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, 25వ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



**వరంగల్ రన్ న్యూస్** వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**హనుమకొండ రన్ న్యూస్** హనుమకొండ: పదో తరగతి విద్యార్థులు విద్యా ప్రగతిలో మరింత మెరుగ్గా ఉండేవిధంగా ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మల్లక్ పల్లి లోని ఉన్నత పాఠశాలలోని పదో తరగతిని కలెక్టర్ సందర్శించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న తరగతిలో పాఠ్యాంశాల బోధన గురించి కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్ట్ ల గురించి ఆరా తీశారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని కలెక్టర్ అడిగారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అక్కడే ఉన్న డీఈవో ఎల్ వి గిరిరాజ్ గౌడ్ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన నాలుగు, ఐదు తరగతులను నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు మెనూ ఏంటి, ఏం వండారు, ఎంతమంది విద్యార్థులకు వంట చేశారు అని మధ్యాహ్న భోజనం వండిన నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఇదే మండలంలోని నారాయణగిరి లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి బాలికలు, బాలుర సెక్షన్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికల తరగతిలో నేచురల్ రిసోర్సెస్( సహజ వనరులు) అనే పాఠ్యాంశ బోధన సాగుతుండగా విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యాంశాన్ని చదివించారు. విద్యార్థినులకు అప్పటికప్పుడే నేచురల్ రిసోర్సెస్ ఏంటి అనే ప్రశ్నకు జవాబులు రాయాలని చెప్పగా విద్యార్థినిలు సమాధానాలు రాశారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలుర సెక్షన్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ డాక్టర్ బి. రాంధన్, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు, విద్యార్థుల ప్రగతి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

## వర్ధన్నపేట లోనీ 14వ డివిజన్ శ్రీ వజ్రా కాలిని లో ఎమ్మెల్యే నాగరాజ్



**వరంగల్ జిల్లా రన్ న్యూస్** ఎమ్మెల్యే నాగరాజ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం ఏర్పాటు చేసుకోవటం జరిగింది అయితే వర్ధన్నపేట లో మునిసిపాలిటీ ఎలక్షన్ నామినేషన్స్ విత్ డ్రా లు ఉన్నందున రాలేకపోతున్నందుకు వివరిస్తూ ఎమ్మెల్యే నాగరాజు వీడియో కాల్ లో మాట్లాడుతూ సమస్యలు వివరించటం వెంటనే పరిష్కరిస్తాననటం కాలనీ వాసులు సంతోషిస్తూ హర్షం వ్యక్తం చేయటం జరిగింది వజ్రా కాలిని కమిటీ (నిర్వాహకులు) చిలువేరు శ్రీనివాస్ 14 వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు

## బీఎస్పీ పార్టీ నుంచి భానోతు నరేష్



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** మంగళవారం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం మున్సిపాలిటీ ఎలక్షన్ లో బహుజన్ సమాజ్ పార్టీ నుండి వర్ధన్నపేట మున్సిపాలిటీ 6 వార్డు బి ఎస్ పి అభ్యర్థిగా బానోతు నరేష్ పోటీకి సిద్ధం బిఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద రావు చేతుల మీదుగా పార్టీ యొక్క బి ఫామ్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జి జన్ను అనిల్ కుమార్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు పాల్గొనడం జరిగింది.

## ఆళ్లగడ్డలో ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది



**నంద్యాల రన్ న్యూస్** నంద్యాల, ఫిబ్రవరి 03, 2026: ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రాయలసీమ ప్రాంతం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి కర్నాటి భువన ఏకాదశి రెడ్డి ఆళ్లగడ్డలో విస్తృత ప్రచారం చేశారు.ఆళ్లగడ్డ కోర్టు ప్రాంగణంలో నేడు న్యాయవాదులందరినీ వ్యక్తిగతంగా కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రాయలసీమ న్యాయవాదులు ఐక్యంగా ఉంటే ప్రతి జిల్లా నుంచి ఇద్దరు మంది న్యాయవాదులను బార్ కౌన్సిల్ పాలక మండలి సభ్యులుగా గెలిపించుకోవచ్చని స్పష్టం చేశారు. న్యాయ వాదుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కడప జిల్లా నుంచి పోటీ చేస్తున్న ఆయనకు ప్రాధాన్యతతో కూడిన ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులందరినీ కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆళ్లగడ్డలోని అనేక మంది న్యాయవాదులు పాల్గొని, అభ్యర్థికి మద్దతు తెలిపారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు ఈ నెల 13న అన్ని కోర్టుల ప్రాంగణాల్లో జరగనున్నాయి.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ బిజెపి నాయకులు





కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి -కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం

**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పరకాల మున్సిపాలిటీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు సాధు సర్వేశం 9వ వార్డు మహిళ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దాసరి పద్మ బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్ గారు బీజేపీ సీనియర్ నాయకులు గాజుల రంజిత్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని,పరకాల పట్టణ అభివృద్ధి దిశగా టిఆర్ఎస్ బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 9వ వార్డు చెర్ల పరమేశ్వర్ బీజేపీ సీనియర్ నాయకులు గాజుల రంజిత్ పొన్నం శ్రీను పగిండ్ల భాస్కర్ బిఆర్ఎస్ నాయకులు కనుకుంట్ల రాజేష్ సాదు భరత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలోని డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా సోమవారం హ్యాపీ కాలనీ తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా హ్యాపీ కాలనీలోని కాలనీవాసులు బస్వరాజ్ కుమార్ ను శాలువా కప్పి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు ఈ సందర్భంగా హ్యాపీ నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ కార్పొరేటర్ కుమార్ అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమన్వయంతో పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు.వ్యక్తిగతంగా,పార్టీ పరంగా కూడా కలిసి జన్మదినాన్ని జరుపుకోవడం శుభపరిణామమని వారు అన్నారు

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు :

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు.

అనుమతి లేని డ్రోన్‌లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు.




**రామగుండం కమిషనరేట్ ఫిబ్రవరి 3(రన్ న్యూస్)** సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో మాట్లాడడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ఈ పరిస్థితులకు కళ్లెం వేసి ప్రజల భద్రతను పరిరక్షించేందుకు నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-02-2026నుండి 01-03- 2026వరకు అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి ఈ కాలపరిమితిని మరింత పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞల పొడిగింపు :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు,వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని, అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత స్థాయిలో మైక్ సెట్ వినియోగించాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు కూడా 01-02-2026నుండి 01-03-2026వరకు అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్, సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం 01-02-2026ఉదయం 6:00గంటల నుండి 01-03-2026ఉదయం 6:00గంటల వరకు అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ తరహా కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలు చూపుతూ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో ర్యాంపు పరిశుభ్రం గా ఉండేలా చూడాలి:

: బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్


బాల సముద్రంలోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శన....





**వరంగల్ జిల్లా రన్ న్యూస్** ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో ర్యాంపు పరిశుభ్రం గా ఉండేలా చూడాలి బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లోని బాల సముద్రంలో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహన మరమ్మత్తుల్లో జాప్యం ఉండకూడదని ఎప్పటికప్పుడు వెహికల్స్ కు రిపేర్లను పూర్తి చేసి చెత్త తరలింపునకు ఆటంకం లేకుండా చూడాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు తడి పొడి చెత్తను కలిపి తీసుకు రాకూడదని ప్రత్యేకం గా తడి చెత్తను, మరో బిన్ లో ప్రమాదకర చెత్త (హజార్డస్) ను తీసుకురావాలని,ర్యాంపు పరిశుభ్రం గా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ తో పాటు డి ఈ సంతోష్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## మోరిపై ఇందిరమ్మ గృహ నిర్మాణం గ్రామపంచాయతీ నిర్లక్ష్యంతో ప్రమాదం



**రన్ న్యూస్ కామారెడ్డి జిల్ల ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఎస్సీ వీధిలో ప్రభుత్వ మోరి (డ్రైనేజ్)పై ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ మోరిపై ఇల్లు నిర్మించబడుతు న్నప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌ల నిర్లక్ష్యంతో ఈ అక్రమ నిర్మాణం కొనసాగుతుండటం విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వ మోరిపై గృహ నిర్మాణం వల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి, పరిసర ప్రాంతాల్లో వరదలు, పారిశుధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి, మోరిని పూర్తిగా ఖాళీ చేయించి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన బూర్గంపాడు సర్పంచ్.



**బూర్గంపాడు ఫిబ్రవరి 3 రన్ న్యూస్ ప్రతినిధి.** బూర్గంపహాడ్ గ్రామపరిధిలోని సదురు బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, భోజనం, వసతి సదుపాయాలు,గురుంచి తదితర విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆశ్రమ పాఠశాల చుట్టూ ఎటువంటి చెత్త లేకుండా వంటశాలను శుభ్రంగా ఉంచుకుని విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు కల్పించాలని సూచించారు అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు ఉప సర్పంచ్ గుండె వెంకన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ప్రజల సతీష్ కుమార్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ ట్రేడ్‌డీల్‌తో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టం

**న్యూఢిల్లీ :** అమెరికాతో ట్రేడ్ డీల్‌పై కేంద్రం ప్రకటన చేసింది. అమెరికాతో చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరిందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు.
ఈ ట్రేడ్‌డీల్‌తో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టం. ఆక్వా,టెక్స్‌టైల్స్ ఎగుమతిలో మనకు ఇబ్బందులున్నాయి. వాణిజ్యం ఒప్పందం విషయాన్ని పార్లమెంట్‌లో చెప్పాలని చూశాం. ఈలోపే ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విషం చిమ్మారు.
వాణిజ్య ఒప్పందంతో ఏ వర్గానికి నష్టం జరగదు. బలహీనవర్గాల ప్రజలకు మేలు జరగడం రాహుల్‌కు ఇష్టం లేదు. ట్రేడ్ డీల్‌తో లక్షలమంది ఉపాధి అవకాశాలు పెరుగుతాయి' అని స్పష్టం చేశారు.
అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ ఎన్డీయే ఎంపీలకు వివరించారు. ఈ ఒప్పందం ద్వైపాక్షిక సంబంధాలకు మైలురాయి అని, సవాళ్లను అధిగమించి సాధించామని మోదీ తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో చురుగ్గా పాల్గొని, ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయాలని ఎంపీలకు ప్రధాని సూచించారు. అమెరికా సుంకాలు తగ్గిస్తుందని, భారత్ కూడా తమ వస్తువులపై సున్నాకు తగ్గిస్తుందని ఒప్పందానికి అంగీకరించినట్టు అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే..ఎన్డీయే ఎంపీలతో జరిగిన అంతరంగిక సమావేశంలో అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం, పర్యవసానాల గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి ఎంపీలు చురుకుగా వ్యవహరించాలని, చర్చల్లో పాల్గొని, ప్రభుత్వ విజయాల గురించి ప్రజలకు నేరుగా తెలియ జేయాలని ప్రదాని విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది. పార్లమెంటరీ భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీయే ఎంపీలంతా సభలో పూర్తి హాజరును కొనసాగించాలని, కీలక అంశాలపై చర్చలకు సహకరించాలని ఆయన కోరారు.'ఎంపీలు అందరూ సభలో ఉండాలి, చర్చలో పాల్గొనాలి' అని ఆయన అన్నట్టు సమా వేశం గురించి తెలిసిన వర్గాలు పేర్కొన్నాయి. నియోజకవర్గ ప్రజలను కలుసుకుని, ఇటీవల సమర్పించిన కేంద్ర బడ్జెట్ ముఖ్య విజయాలను హైలైట్ చేయాలని ఆయన వారిని ఆదేశించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ.. ప్రధాని మోదీ దీనిని ద్వైపాక్షిక సంబంధాలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించిన ఒక మైలురాయిగా అభివర్ణించారు. చర్చల సమయంలో ఎదుర్కొన్న సవాళ్లను ఆయన బయటపెట్టారు. విమర్శకులు సందేహాలు వ్యక్తం చేశారని, కానీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లిందని మోదీ వివరించారు.'ప్రజలు విమర్శిస్తున్నప్పటికీ, మేము ధైర్యం కోల్పోలేదు.. మా సహనం ఫలించింది. ప్రపంచ క్రమం మారుతోందని నేను అప్పుడే చెప్పాను' అని వ్యాఖ్యానించారు. సోమవారం ప్రదాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడి మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణ అనంతరం వాణిజ్య ఒప్పందంపై ప్రకటన వెలువడింది. ఈ ఒప్పందం ప్రకారం, భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడానికి అమెరికా అంగీకరించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది."భారత ప్రధానమంత్రి మోదీతో ఉన్న స్నేహం, గౌరవంతో పాటు ఆయన అభ్యర్థన మేరకు తక్షణమే అమల్లోకి వచ్చేలా అమెరికా, భారతదేశంమధ్య ఒక వాణిజ్య ఒప్పందానికి మేము అంగీకరించాం.. దీని ప్రకారం పరస్పర సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి అమెరికా తగ్గిస్తుంది' అని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో తెలిపారు. అంతేకాదు, అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకు తగ్గించడానికి భారత్




కట్టుబడి ఉందని అన్నారు. ఇంధనం, సాంకేతికత, వ్యవసాయం, బొగ్గు, ఇతర రంగాలతో సహా 500 బిలియన్ డాలర్లకు పైగా విలువైన అమెరికా ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తుందని ట్రంప్ చెప్పారు.
ఇక, ప్రధాని మోదీ సైతం గొప్ప మిత్రుడు ట్రంప్‌తో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.సహనమే భారత్ ను గెలిపించిందన్న మోదీదేశాలతో వాణిజ్య చర్చలకు సంబంధించి ప్రభుత్వం స్థిరమైన వైఖరితో ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అమెరికాతో చారిత్రాత్మక ట్రేడ్ డీల్ కుదిరిన సందర్భంగా ఎన్డీయే కూటమి సమావేశంలో మోదీ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై టారిఫ్ లు విధించడంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. సుంకాల విషయంలో తమ ప్రభుత్వాన్ని విమర్శలు చుట్టుముట్టాయని గుర్తుచేసుకున్నారు.అయితే, ప్రభుత్వం మాత్రం సహనంతో వేచి ఉందని, దాని ఫలితం ఈ రోజు అందరూ చూస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా కుదిరిన ట్రేడ్ డీల్ తో అనుకూల ఆర్థిక వాతావరణం నెలకొందన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయో జనం పొందుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనల వెనుక దాగివున్న అజెండాభారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశ సార్వభౌమాధికారం, ప్రభుత్వ పారదర్శకత, రైతుల ప్రయోజనాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రభుత్వం బదులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటనలు చేయడంపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వారు ఆరోపించారు.ఈ ఒప్పందంపై సంతోషించాల్సింది ఏమీ లేదని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ అన్నారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "గతంలో 3–4 శాతంగా ఉన్న టారిఫ్‌ను ఇప్పుడు 18 శాతానికి తగ్గించామని సంబరపడటం ఆశ్చర్యంగా ఉంది. మన దేశానికి సంబంధించిన వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ చెప్పడమేంటి? మనం ఇంకా సార్వభౌమ దేశం కాదా? ఏ దేశం నుంచి చమురు కొనాలి, ఎవరితో వ్యాపారం చేయాలో అమెరికా నిర్ణయిస్తుందా? ప్రధాని బదులు ట్రంప్ నుంచి ఇలాంటి కీలక సమాచారం రావడం దేశానికి మంచి సంకేతం కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు.అమెరికా తన ప్రయోజనాలు లేకుండా ఏ ఒప్పందమూ చేసుకోదని, దీని వెనుక కచ్చితంగా రహస్య ఎజెండా ఉందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. "అమెరికా చాలా తెలివైన వ్యాపారి. ఆయుధాల కొనుగోలు లేదా కొన్ని మార్గాల నుంచి చమురు కొనవద్దనే ఒత్తిడి వంటివి దీని వెనుక ఉండొచ్చు. వారు బహిరంగంగా ఒప్పుకోరు కానీ, కచ్చితంగా ఏదో దాగి ఉంది" అని ఆయన అన్నారు.మరో కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథర్ మాట్లాడుతూ, "వాణిజ్య ఒప్పందం అయినా, మరో ప్రకటనైనా అన్నీ ట్రంపే చేస్తున్నారు. భారత్ అమెరికాకు లొంగిపోయిందా? ఈ ఒప్పందం చుట్టూ ఎన్నో అనుమానాలు అలుముకున్నాయి. వ్యవసాయ ఒప్పందాలు, రైతుల హక్కుల సంగతేంటి? రష్యా నుంచి కాకుండా వెనిజులా, అమెరికా నుంచి చమురు కొనాలనే ఒత్తిడి నిజమేనా? వీటన్నింటిపై స్పష్టత రావాలి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ప్రభుత్వం సభలో దీనిపై చర్చకు సిద్ధపడాలి" అని డిమాండ్ చేశారు.రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల సంబంధాలను దెబ్బతీసేలా అమెరికా ఒత్తిడి చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ సింగ్ ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న రష్యా చమురును కాదని, ఎక్కువ ధరకు వెనిజులా నుంచి కొనాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ తర్వాత సోమవారం ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భారత వస్తువులపై అమెరికా సుంకాలను 18 శాతానికి తగ్గించగా, అమెరికా ఉత్పత్తులపై భారత్ కొన్ని వాణిజ్య అడ్డంకులను సడలించింది. ఈ ఒప్పందంతో భారత ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం చెబుతుండగా, దీనిపై పార్లమెంటులో పూర్తి వివరాలతో కూడిన ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. దూరదృష్టితో కూడిన చర్యభారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని అభివర్ణిస్తూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు.ఈ ఒప్పందంలో భాగంగా సుంకాలను 18 శాతానికి తగ్గించడం ఒక దూరదృష్టితో కూడిన చర్య అని చంద్రబాబు కొనియాడారు. ఈ నిర్ణయం ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని చంద్రబాబు ప్రశంసించారు. ఈ ఒప్పందం వల్ల దేశ ఎగుమతి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా యువతకు, రైతులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత, రైతులకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రశంసించిన జేపీ భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశానికి గొప్ప శుభవార్త అని పేర్కొంటూ, ఈ విజయం సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్లిష్టమైన అడ్డంకులు ఎదురైనప్పటికీ, ప్రధాని మోదీ ఎంతో సంయమనంతో వ్యవహరించి జాతీయ ప్రయోజనాలను కాపాడారని ఆయన ప్రశంసించారు.ఈ ఒప్పందంపై జేపీ స్పందిస్తూ, "తీవ్రమైన సవాళ్ల నడుమ జాతీయ ప్రయోజనాలను ప్రోత్సహించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థతో స్నేహాన్ని కాపాడుకోవడం, అదే సమయంలో జాతీయ గౌరవాన్ని నిలబెట్టడం వంటి అంశాలలో ప్రధాని మోదీ ఒక మాస్టర్ క్లాస్ ప్రదర్శించారు" అని కొనియాడారు. భారత్, అమెరికా దేశాలు సహజ మిత్రపక్షాలని, ఈ వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఒప్పందంతో వచ్చిన నూతనోత్సాహంతో దేశం సమ్మిళిత ఆర్థిక వృద్ధి, శ్రేయస్సు దిశగా మరింత పటిష్టంగా ముందుకు సాగవచ్చని జేపీ ఆకాంక్షించారు. ఇకపై ఒక దేశంగా మనమంతా అసంపూర్తిగా మిగిలిపోయిన ఎజెండాపై దృష్టి సారించి, అభివృద్ధి పథంలో పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిబంధనలు పాటించాల్సిందే

**న్యూఢిల్లీ :** భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని ప్రఖ్యాత సోషల్ మీడియా కంపెనీలు వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు పలికింది. భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని వాట్సాప్, మెటాలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. పేద మహిళ, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే నిరుపేద వ్యక్తి, ఎవరైనా తమిళం మాత్రమే మాట్లాడే వ్యక్తి లాంటి వాళ్లకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని సోషల్ మీడియా కంపెనీలను సుప్రీంకోర్టు బెంచ్ నిలదీసింది. కొన్నిసార్లయితే తమలాంటి వ్యక్తులే ఆ పాలసీలను అర్థం చేసుకోలేక సతమతం అవుతుంటారని ధర్మాసనం పేర్కొంది. 2024 నవంబరు 18న వాట్సాప్ నిర్వాహక కంపెనీ మెటాపై రూ.213.14 కోట్ల జరిమానాను కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించింది. వాట్సాప్ యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్‌మెంట్ కంపెనీలకు షేర్ చేసే ప్రక్రియపైనా ఐదేళ్ల నిషేధాన్ని విధించింది. "వాడితే వాడండి, లేదంటే వదిలేయండి" అన్నట్టుగా వాట్సాప్ ప్రైవసీ పాలసీ ఉందని సీసీఐ వ్యాఖ్యానించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాట్సాప్, మెటా అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశాయి. మంగళవారం వీటిపై విచారణ నిర్వహించే క్రమంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా వ్యాఖ్యలు చేసింది.భారత ప్రభుత్వ సంస్థ సీసీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాట్సాప్, మెటా కంపెనీల తరఫు న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అఖిల్ సిబల్ వాదనలు వినిపించారు. నిలిపివేయండి (ఆప్ట్ ఔట్) అనే ప్రస్తావన తమ ప్రైవసీ పాలసీలో ఉందని, అలాంటప్పుడు యూజర్ల



సమాచారాన్ని తాము వాణిజ్య ప్రకటనల సంస్థలకు బదిలీ చేయడంపై అభ్యంతరం ఎందుకని వాట్సాప్ తరపు న్యాయవాదులు వాదించారు. ఆప్ట్ ఔట్ లాంటి ఆప్షన్ల గురించి తమలాంటి వాళ్లకే సరిగ్గా తెలియదని, ఎక్కడో బిహార్‌లోని మారుమూల పల్లెల్లో ఉండే భారతీయులకు ఎలా తెలుస్తుందని సుప్రీంకోర్టు బెంచ్ ప్రశ్నించింది. ప్రైవసీ పాలసీ మాటున భారతీయ వాట్సాప్ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేస్తున్నారని మండిపడింది. ఇలా జరగకుండా అడ్డుకుంటామని ధర్మాసనం తేల్చి చెప్పింది.ఈక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తన వ్యక్తిగత అనుభవం ఒకటి చెప్పారు. "కొంతమంది వాట్సాప్ యూజర్లు, డాక్టర్లతో వాట్సాప్‌లో ప్రైవేట్ ఛాటింగ్ చేశారట. ఆ వెంటనే వాళ్లకు మెడిసిన్స్‌కు సంబంధించియాడ్స్ కనిపించడం మొదలైందట. ఈ లెక్కన యూజర్ల సమాచారాన్ని, ఆసక్తులను కూడా డబ్బుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని సీజేఐ పేర్కొన్నారు. వాట్సాప్ తరఫు న్యాయవాదులు స్పందిస్తూ, అన్ని వాట్సాప్ మెసేజ్‌లు ఎండ్ టుఎండ్ ఎన్‌క్రిప్టెడ్‌గా ఉంటాయన్నారు. స్వయంగా వాట్సాప్ కంపెనీ కూడా వాటిని చూడలేదని స్పష్టం చేశారు.సీసీఐ తరపు న్యాయవాది తుషార్ మెహతా జోక్యం చేసుకుంటూ, యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్‌మెంట్ కంపెనీలకు షేర్ చేసే విషయంలో వాట్సాప్, మెటాలు దోపిడీదారు వైఖరితో అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. యూజర్ల నుంచి నిర్దిష్ట అనుమతిని పొందకుండానే వారి వ్యక్తిగత యాక్టివిటీలు, ఆసక్తుల సమాచారాన్ని సోషల్ మీడియా కంపెనీలు అమ్ముకోకుండా నిరోధించాలని తుషార్ మెహతా కోరారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ప్రకారం సోషల్ మీడియా యూజర్ల మెటా డేటా భద్రత కోసం నిర్దిష్ట మార్గదర్శకాలను ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు.తుషార్ మెహతా వాదనతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఏకీభవిస్తూ రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని వాట్సాప్, మెటాలను హెచ్చరించారు. ఈ లిటిగేషన్‌లో భారత ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను కూడా ఒక పక్షంగా చేరుస్తున్నట్లు వెల్లడించారు. సోషల్ మీడియా యూజర్ల మెటా డేటా భద్రతపై తగిన సూచనలను తమకు సమర్పించాలని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను సీజేఐ ఆదేశించారు.ఈ అంశంపై వాదనలు ముగిసే వరకు యూజర్లకు సంబంధించిన ఏ సమాచారాన్నీ మెటా కంపెనీకి ఇవ్వొద్దని వాట్సాప్‌కు సుప్రీంకోర్టు బెంచ్ ఆర్డర్ ఇచ్చింది. సోషల్ మీడియా కంపెనీల వాణిజ్య వ్యవహారాల వల్ల భారత పౌరుల ప్రాథమిక గోప్యతా హక్కుకు భంగం కలగరాదని తేల్చి చెప్పింది. డేటా షేరింగ్ పేరుతో భారత పౌరుల ప్రైవసీ హక్కుతో ఆటలు ఆడటం సరికాదని పేర్కొంది. అన్యాయంగా వాట్సాప్ యూజర్ల సమాచారాన్ని ఇతరులకు షేర్ చేసేందుకు టెక్ కంపెనీలకు అనుమతి ఇచ్చేది లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. టెక్ దిగ్గజ కంపెనీల ప్రైవసీ షరతులు, నిబంధనలకు చాలా తెలివిగా రూపకల్పన చేశారని మండిపడింది. ఈ అంశంపై మళ్లీ ఫిబ్రవరి 9న వాదనలు వింటామని, ఆ రోజునే మధ్యంతర ఆదేశాలను జారీ చేస్తామని ధర్మాసనం పేర్కొంది.

## అత్యంత వైభవంగా తేగడ భద్రకాళీ సహిత వీరేశ్వర స్వామి వారి కళ్యాణం



**చర్ల, ఫిబ్రవరి 3(రన్ న్యూస్) :** మాఘ మాస కృష్ణ పక్ష పాడ్యమి సందర్భంగా అత్యంత వైభవంగా తేగడ భద్రకాళీ సహిత వీరేశ్వర స్వామి వారి కళ్యాణం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కళ్యాణం చేయటం కోసం తూర్పుగోదావరి జిల్లా గొల్లల మామిడాడ లోపలికి పైన రాజు పాలెం వారు శ్రీమాన్ వీర వెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులు, హైదాబాద్ నుండి కోకా శ్రీకాంత్ నాగ ప్రసన్న దంపతులు, చర్ల నుండి ఐనవోలు శేఖర్, నాగేశ్వ రీ దంపతులు, చర్ల నుండి కొందరు ప్రముఖులు, గుమ్మడి రవీంద్ర దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ దేవాలయం తరుపున అన్న ప్రసాదం ఏర్పాటు చేసారు. అనంతరం కళ్యాణం చేయించుకున్న యజమాన దంపతులు గతంలో వెండి శెటారీ దాతలు, ప్రధాన గంట దాతలు శాశ్వత గోత్ర నామములో కూడా మొదటి పేరున వారికి ఆలయ మర్యాదలు వీరేశ్వర స్వామి వారి శేష వస్త్రం, స్వామి ఫోటో ఆలయం తరుపున బహుకరణ చేసి ఆశీస్సులు అందజేసారు. ఈ కార్యక్రమం నిత్య కళ్యాణంలో భాగంగా జరిపించారు. ఆలయ నిర్వాహకులు శ్రీమాన్ యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు భాను ప్రకాష్ వైదిక కల్యాణ క్రియ చేశారు.

## లోక్‌సభలో చైనా అంశంపై రచ్చ
### స్పీకర్ టేబుల్ ఎక్కిన కాంగ్రెస్ ఎంపీలు – వాయిదా

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో రోజు మంగళవారం లోక్‌సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా సరిహద్దు వివాదాన్ని మరోసారి ప్రస్తావించడంతో సభలో ఒక్కసారిగా ఉద్రిక్తత ప్రారంభమయింది. మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవాణే రాసినట్లుగా చెబుతున్న ప్రచురించని పుస్తకంలోని అంశాలను రాహుల్ ప్రస్తావించడాన్ని బీజేపీ ఎంపీలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరుపక్షాల మధ్య వాగ్వాదం జరగడంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు. కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ ముందు ఉన్న టేబుల్ ఎక్కిన నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే 1962లో చైనాకు అప్పగించిందని.. కాంగ్రెస్ దేశానికి క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అంతకుముందు, ఉదయం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. అమెరికాతో కుదిరిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం దేశానికి ఎంతో ప్రయోజనకరమని పేర్కొంటూ ఎన్డీయే ఎంపీలు ప్రధానిని ఘనంగా సత్కరించారు. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం దిగుమతి సుంకాలను 18 శాతానికి తగ్గించడం మోదీ దౌత్య విజయం అని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సంబంధించి లోక్‌సభలో మొత్తం 18 గంటల సమయాన్ని కేటాయించారు. ఈ చర్చ ముగిసిన అనంతరం ఫిబ్రవరి 4న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌పై జరిగే చర్చకు సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 11న తన వివరణ ఇవ్వనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మంగళవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలోనూ విపక్షాల నినాదాలతో సభ హోరెత్తింది. వివిధ అంశాలపై చర్చకు పట్టుబడుతూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లడంతో సభ సజావుగా సాగలేదు. అటు రాజ్యసభలోనూ వాణిజ్య ఒప్పందంపై పూర్తి వివరాలు వెల్లడించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, ప్రభుత్వం అన్ని వివరాలను సభ ముందు ఉంచుతుందని సభా పక్ష నేత జేపీ నడ్డా స్పష్టం చేశారు.

## ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం

భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) మరో కీలక విజయాన్ని అందుకుంది. సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్ (ఎస్ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి విజయవంతంగా ప్రదర్శించింది. ఈ పరీక్షతో సుదూర గగనతల క్షిపణుల (ఎయిర్–టు–ఎయిర్ మిసైల్స్) తయారీలో భారత్ స్వయంసమృద్ధి దిశగా మరో ముందడుగు వేసినట్లయింది. మంగళవారం ఉదయం 10:45 గంటల సమయంలో ఈ పరీక్షను నిర్వహించారు. ముందుగా గ్రౌండ్ బూస్టర్ సాయంతో క్షిపణి వ్యవస్థను నిర్దేశిత వేగానికి చేర్చారు. ఆ తర్వాత, నాజిల్–లెస్ బూస్టర్, రామ్‌జెట్ మోటార్ వంటి అన్ని ఉప వ్యవస్థలు ప్రణాళిక ప్రకారం అత్యంత కచ్చితత్వంతో పనిచేశాయి. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐటీఆర్‌లో ఏర్పాటు చేసిన ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా నమోదు చేసి, ధృవీకరించారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ విజయవంతం కావడంతో భారత్‌కు గగనతలంలో గణనీయమైన వ్యూహాత్మక ప్రయోజనం లభించనుంది. శత్రు విమానాలను చాలా దూరం నుంచే అడ్డుకునే సామర్థ్యం భారత వాయుసేనకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఈ పరిజ్ఞానం కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ చేరింది. డీఆర్‌డీవోకు చెందిన డీఆర్‌డీఎల్, హెచ్‌ఈఎంఆర్ఎల్, ఆర్‌సీఐ వంటి ప్రయోగశాలలు సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహించాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, సంబంధిత పరిశ్రమలను అభినందించారు. ఇది భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...
## 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ ఛైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. "ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల